# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం, 06 డిసెంబర్ 2023 4 పేజీలు


## బ్యాలెట్ యూనిట్లు,వి వి ప్యాట్‌లకు కట్టుదిట్టమైన భద్రత



**నిర్మల్ టౌన్,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్.**

కంట్రోల్,బ్యాలెట్ యూనిట్లు,వి వి ప్యాట్ లను కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్‌లో భద్రపరచడం జరిగిందని జిల్లా పాలనాధికారి ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం మూడు నియోజకవర్గాలకు సంబంధించిన సీయు, బీ యు వి వి ప్యాట్ లను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షం లో ఈ వి ఎం గోదాం లో భద్రపరిచి సీలు వేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్లు రాకేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహిస్తాం
### -ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ముధోల్ ,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్.**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా దర్బార్ నిర్వహిస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటు పడతానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు.తన గెలుపులో సహకరించిన ప్రజలకు కార్యకర్తలకు, నాయకులకు, బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.అసత్య పుకార్లను ప్రజలు నమ్మవద్దని,తాను చివరి శ్వాస వరకు బిజెపి పార్టీలోనే కొనసాగుతానని చెప్పారు. అభివృద్ధిలో భాగంగా విద్య,ఆరోగ్యం, వ్యవసాయం నీటిపారుదల రంగాలకు ప్రముఖ ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి దళారి వ్యవస్థకు స్థానం లేదని,నేరుగా తనను ప్రజలు సంప్రదించవచ్చు అన్నారు.అన్ని వర్గాలను సమాన దృష్టితో చూస్తానని అన్నారు.దేశాన్ని వ్యతిరేకించే ఎవరినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేస్తానన్నారు.

## వరిదాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన
### జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



3 లో

## వరి కోయ్యలను కాల్చకు-వాతావరణ కాలుష్యాన్ని పెంచకు
### - వ్యవసాయ అధికారి వినోద్ కుమార్




**సోన్, సూర్య మేజర్ న్యూస్:**

వరి కొయ్యలను కాల్చకు, వాతావరణ కాలుష్యాన్ని పెంచకు అని మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో వరి కోయ్యలను కాల్చుతున్న రైతులకు ఏవో వినోద్ కుమార్ మంగళవారం రైతులకు పలు సూచనలు చేశారు. మంగళవారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులకు మట్టి యొక్కప్రాముఖ్యత ,మట్టి విలువలు తెలుపడం జరిగింది.వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని,ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపోతుందని భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయని అన్నారు.పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు, ముంగీసలు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక రకాల జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉందని సూచించారు. వరి కొయ్యలు కలియదున్నడం వలన సేంద్రీయకర్బన శాతం పెరిగి 5 - 10 శాతం దిగుబడి పెరుగుతుందని దుక్కి దున్నే సమయం లో ఎస్ ఎస్ పి చల్లితే అవశేషాలు మురిగి పోషకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆంబాజి, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పిసిసిఅధ్యక్షుడురేవంత్‌రెడ్డినికలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 05,సూర్య మేజర్ న్యూస్ :**



హైదరాబాద్ ఏల్లా హోటల్లో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గం. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె,నారాయణ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు(ఎమ్మెల్యే) సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస్, కలవేన శంకర్,ఈటి. నరసింహులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అవిశ్వాస గండం మున్సిపల్ చైర్ పర్సన్‌కు

**బెల్లంపల్లి డిసెంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**





అనూహ్యంగా స్థానిక రాజకీయ మార్పులకు దారితీస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనున్న నేపథ్యంలో దీని ప్రభావం స్థానిక సంస్థలపై కనిపిస్తోంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి గులాబీ పురపాలనకు గడ్డు పరిస్థితి నెట్టుకొస్తుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ గెలుపు క్షేత్రస్థాయిలోపురపాలనలలో ప్రకంపనలను సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో బెల్లంపల్లి పురపాలనలో అసమ్మతి అవిశ్వాస రూపం దాల్చుస్తోంది. బీఆర్ఎస్ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతకు అవిశ్వాస గండం పొంచి ఉందని తెలుస్తోంది. మున్సిపాలిటీలో మెజార్టీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వారే ఉన్నారు. అవిశ్వాసానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లే ఊతమిస్తున్నారనే ఊహాగానాలు జోరుగా కొనసాగుతున్నది. మెజార్టీ కౌన్సిలర్లు అంతా ఒక్కతాటిపై సమీకరణ అవుతున్నారని సమాచారం. ఎన్నికల సందర్భంగా ఇటీవలనేపలువురు సీనియర్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరిన విషయం తెలిసిందే. అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేతులుకలుపుతున్నారని తెలుస్తోంది. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతను గద్దెదింపడమే లక్ష్యంగా అటు కాంగ్రెస్ ఇటు టీఆర్ఎస్ కౌన్సిలర్స్ రాజకీయ విభేదాలు పక్కన పెట్టి. ఒక్కటైనట్లు తెలుస్తోంది. అవిశ్వాసంలో కీలక పాత్ర మెజార్టీగా ఉన్న బీఆర్ఎస్ కౌన్సిలర్లే కనిపించడం చర్చ నీయాంశంగామారింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై ఉన్న అసమ్మతి గులాబీ పుర పాలనలో ముసలం పుట్టించిందన్న అభిప్రాయాలు కొందరు కౌన్సిలర్లువ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఓడిపోయిననేపథ్యంలో పురపాలనలో అవిశ్వాసానికి అసమ్మతి మరింత ఆజ్యం పోసినట్టుయింది. అని ప్రజల్లో చర్చ జరుగుతున్నది.

## గుండెపోటుతో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ మృతి

**రెబ్బెన,డిసెంబర్05సూర్య మేజర్ న్యూస్ :**

నంబాల గ్రామానికి చెందిన ఇంగువెంకటేష్(36) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేష్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం


వెంకటేష్ ( ఫైల్ ఫోటో )

ఉదయపు నడకకు వెళ్లి ఇంటికి వచ్చారు. కాసేపు యోగా చేసిన అనంతరం కిందపడిపోవడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన మృతదేహాన్ని సీఐఎస్ఎఫ్ అధికారులు,సిబ్బంది సోమవారం స్వగ్రామం నంబాలకు తీసుకువచ్చారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బంది అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు వెంకటేష్కు భార్య శ్రీలత, ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులను జడ్పీటీసీ సభ్యుడు వేముర్ల సంతోష్, సర్పంచ్ చెన్న సోమశేఖర్, ఎస్సై చంద్రశేఖర్, మున్నూరు కాపు సంఘం యువ నాయకుడు కస్తూరి మహేష్ తో పాటు పలువురు పరామర్శించారు.

## ప్రేమ్ సాగర్ రావును మంత్రి పదవి వరిస్తుందని కాంగ్రెస్ నేతలు విశ్వాసం



**మంచిర్యాల టౌన్,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును మంత్రి పదవి వరిస్తుందని కాంగ్రెస్ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మున్సిపల్ ప్రతిపక్ష ఉప నాయకుడు వేములపల్లి సంజీవ్ మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రేమసాగర్ రావు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తోందని అన్నారు. ప్రేమ్ సాగర్ రావు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంను తప్పకుండా అభివృద్ధి చేస్తారని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రేమ్ సాగర్ రావుకు అత్యధికంగా మెజార్టీ కట్టపెట్టిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటై బీఎస్పీని ఓడించారు-ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

### -సిర్పూర్ ప్రజల పక్షాన పోరాడుతాం

### -డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**సిర్పూర్ కాగజ్ నగర్,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ నియోజకవర్గంలో బిజెపి,బిఆర్ఎస్ రహస్యంగా ఒక్కటి కావడంవల్లే బీఎస్పీ ఓడిపోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ కొత్త సర్సాల, కాగజ్ నగర్ పోలింగ్ కేంద్రాల వద్ద బీఎస్పీ ఏజెంట్లను బిఆర్ఎస్ గుండాలు మరణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేసినా ఓటర్లు బీఎస్పీని ఆదరించారించి ఓట్లేసారన్నారు. నిరంతరం ప్రజలను భయపెట్టే దోపిడీ, భూకబ్జాదారులను ఓడించామన్నారు. బహుజన గొంతుకగా నిల్చి బీఎస్పీకి కొత్త ఆశలు రేకెత్తించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూనే ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుని రాబోయే రోజుల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, పార్టీని విజయం సాధించేందుకు శ్రేణులను సిద్ధం చేస్తామన్నారు. సిర్పూర్ ప్రాంత వాసులు తనను దత్తత తీసుకున్నారు. తాను ఇక్కడే ఉంటాను, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. బీఎస్పీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా అధ్యక్షులు లేండేగూరి శ్యామ్ రావు, నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాను

### -మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల టౌన్,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల వెలువడిన ఫలితాలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నానని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంగళవారి ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడ్డ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు, ఆత్మీయులకు ఎన్నికలలో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకరించిన నా ఆత్మీయులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజం. ఎవరు కూడా అధైర్య పడవద్దు. పదవులు ఉన్న లేకున్నా మీకు అండగా ఉంటా ,గెలిచినా ఓడినా ప్రజల కోసం పని చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో భారస నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆద్యాత్మిక భవన కలిగి ఉండాలి

### -జడ్పీటీసీ అజయ్ కుమార్

**వాంకిడి ,డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

యువత ప్రతి ఒక్కరిలో ఆద్యాత్మిక భవన కలిగి ఉండాలని జడ్పీటీసీ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని పిప్పర్ గోంది గ్రామానికి వచ్చిన ప్రేమ్ సింగ్ మహా రాజ్ ను దర్శించుకున్నారు. అనంతరం శాలువా వేసి సన్మానించారు. గ్రామీణ యువత చేశాడు అలవాట్లకు దూరంగా ఉంటూ. సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ చారి. నాందేవ్. విఠల్ తదితరులు ఉన్నారు.



## నర్సరీను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్

**ముధోల్ ,డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ నర్సరీని మంగళవారం మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ పరిశీలించారు. మూడు రోజుల్లోగా బ్యాక్ ఫీలింగ్, సీడ్ డ్రిబ్లింగ్ పనులను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. అనంతరం స్థానిక మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలోని ఇంకుడు గుంతలను ఎంపీడీవో సురేష్ బాబుతో కలిసి పరిశీలించారు. ఆ తర్వాత పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి తగు సూచనలను అందించారు.



# వరిధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్





నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్

లక్ష్మణ్ చాంద మండలం వద్యాల , రాచాపూర్ , పొట్లపల్లి, నర్సరీ, అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా పాలనాధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా వద్యాల్, రాచాపోర్, పొట్లపల్లిలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ సెంటర్ నందు వచ్చిన వరి ధాన్యము సంబందించిన రైతు యొక్క పేరు నమోదు చేసుకొని తేమ శాతం చూసి రిజిస్టర్ నందు వచ్చిన తేమ శాతం నమోదు చేయాలని, రైతు వారియొక్క వరి ధాన్యము తేమ శాతం వచ్చిన వెంటనే ట్యాబ్ యందు నమోదు చేయుటకు రైతు యొక్క ఆధార్,బ్యాంకు ఖాతా నంబర్, పట్టా పాసుబుక్ నఖలు కాపీలను తీసుకోని ఆలస్యం చేయకుండా లారీ యందు బస్తాలు లోడ్ చేయగానే ట్యాబ్ యందు వారి వివరాలు నమోదు చేయాలని, ట్యాబ్‌లో చూపిన రౌస్ మిల్లులకు పంపి మిల్లులో అన్లోడ్ చేసుకోగానే ట్రక్ షీట్‌లు తీసుకోని రావాలన్నారు. వరి ధాన్యం వర్షం ప్రభావం ఉన్నందున రైతులకి ఇబ్బంది కలుగకుండా తార్పాలిన్ కవర్లలను అందుబాటులో ఉంచాలని, రైస్ మిల్లర్లు పిపిసి సెంటర్ లనుండి వచ్చిన లారీలను అన్లోడ్ చేసుకోగానే ఓపిఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. పిపిడి, హెచ్ఓడీస్, మానిటరింగ్ అధికారులు తప్పని సరిగా ప్రతి పిపిసి సెంటర్‌ని తనిఖీ చేయాలని ప్రతి పిపిసి సెంటర్ తప్పనిసరిగా వీటికి సంబంధించిన రోజు వారి రైతు వారి కొనుగోలు వివరములు రిజిస్టర్ నందు తప్పక నమోదు చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిష్టర్‌లను, హాజరు శాతాన్ని, కొడిగ్రుడ్లను పరిశీలించారు. నర్సరిని సందర్శించి టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం శ్రీకల, తహసిల్దార్ శ్రీలత,మండల అభివృద్ధి అధికారి నసిరొద్దిన్, పంచాయితీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా సాయి భోజన్



బెల్లంపల్లి, డిసెంబర్ 05 సూర్య మేజర్ న్యూస్

గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహ. ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తూ సేవలో సంతోషాన్ని వెతుక్కుంటున్నా సనాతన ధర్మ భాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవాన్ని పురస్కరించుకొని గుప్త దాతల సహకారంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో మధ్యాహ్నం పూట సాయి భోజన్ అన్నదానం చేసినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వచ్ఛంద సేవలో బాయిజమ్మ ట్రస్ట్ బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడాది పొడవునా ఏదో ఒక రకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రతి మంగళవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్ అన్నదానం చేస్తున్నారు. పల్లెల్లో కూడా దుప్పట్ల పంపిణీ, నిత్యావసరాల పంపిణీ వంటి అనేక ఇతర సేవా కార్యక్రమాలను కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వచ్ఛంద దినోత్సవాన్ని పురస్కరించుకొని కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేపట్టడం ఆనందంగా ఉందని బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు.

### అన్నదానంలో భాగస్వామ్యం కండి

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిధ్య, శ్రవిధ్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు దుర్గం మారుతి,జనగామ కమలాకర్,చంద్రకాంత్,పాగిడే సునీల్,డి రామాంజనేయులు, ఈగురపు భాస్కర్, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, చార్మినార్ మీడియా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా.... .... కార్యకర్తలకు అండగా ఉంటా

ఆసిఫాబాద్,టౌన్, డిసెంబర్ 05 సూర్య మేజర్ న్యూస్



ఆసిఫాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాత్రి పగలు నా కొసం కష్టపడి అహర్నిశలు శ్రమించి నా కొసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలకు మొదటి సారిగా నన్ను రెండవ స్థానంలో నిలిపిన ప్రజలకి నా ధన్యవాదాలని, ఆసిఫాబాద్ నియోజక వర్గ ప్రజలకి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ పతకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, నేటి ఓటమి రేపటి గెలుపుకి తొలి మెట్టుగా భావించి ఓటమికి కారణం అయిన విషయాన్ని విశ్లేషించి ప్రజల తీర్పును స్వీకరిస్తూ ప్రజల కోసమే నా జీవితాన్ని త్యాగం చేస్తున్ననిని కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అజ్మీరా శ్యామానాయక్ అన్నారు.

## బెల్లంపల్లి ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు , బెల్లంపల్లి నియోజకవర్గంలోని మాల కుల బాంధవులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చినటువంటి బెల్లంపల్లి ప్రజలకు మాల కులబాంధవులకు తెలంగాణ మాల మహానాడు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేసుకుంటున్నామని, అలాగే మీ ఆదరాభిమానాలు భవిష్యత్తులో కూడా ఉండాలని మాల సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం వినోద్ వెంకటస్వామికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బని రాజనర్సు, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు సుంకిత సమ్మయ్య, నంది కొమరయ్య, సీనియర్ నాయకులు పాముల రాజలింగు,గన్నేర్ల రాజం,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ తో గుండెపోటు మరణాలను తగ్గించవచ్చు

భైంసా,డిసెంబర్ 05 సూర్య మేజర్ న్యూస్



భైంసా పట్టణంలోని వేదం తపోవన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శిక్షకులు గణేష్ మాట్లాడుతూ గుండెపోటు మరణాల నుండి రక్షించడానికి సిపిఆర్ శిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు సిపిఆర్ శిక్షణను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వేదం తపోవన్ పాఠశాల ఇన్చార్జి గంగా ప్రసాద్, ఉపాధ్యాయులు నాగభూషణ్,గురుకృపా ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు నరేష్ గౌడ్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

భైంసా,డిసెంబర్ 05 సూర్య మేజర్ న్యూస్

భైంసా మండలంలోని మహాగాం గ్రామ ఆచార్య పాఠశాల విద్యార్థులు నేడు "ప్రపంచ నేల దినోత్సవం" సందర్భంగా గ్రామంలోని చెరువులు, పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ విద్యార్థులకు నేలలోని రకాల గురించి , భూసారవంతం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సంవత్సరం థీమ్"నేల మరియు నీరు,జీవితానికి మూలం". అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ నెల 8న శ్రీరాంపూర్‌లో అయ్యప్ప స్వాముల మహా మండల పడి పూజ

## -వాల్ పోస్టర్ విడుదల చేసిన జీఎం, ఏబీఏపీ సభ్యులు

**నస్పూర్, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

ఈ నెల 8న శుక్రవారం శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి స్టేడియంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో అయ్యప్ప స్వాములు సామూహికంగా మహా మండల పడి పూజ, అయ్యప్ప స్వాముల అగ్ని ప్రవేశం (అగ్ని గుండాలు) కార్యక్రమం వాల్ పోస్టర్ లను మంగళవారం జీఎం బీ సంజీవరెడ్డి, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్ లు వేరు వేరుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కేరళకు చెందిన సంజీవ నంభూద్రి గురుస్వామిచే ఈ నెల 8న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వాముల మహా సంగమం, పడి పూజ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఆర్కే 8 కాలనీలోని విఘ్నేశ్వర ఆలయం నుండి ఆయ్యప్ప స్వాములు, 108 మంది మహిళా మాతలచే హారతి దీపారాదనలతో, నగర సంకీర్తనలతో అయ్యప్ప భక్తులచే పేటుతుల్లి నృత్యాలతో అయ్యప్ప, గణపతి, కుమారస్వామిల దేవతల చిత్ర పటాలను ఆర్కే 6 గుడిసెలు, గాంధీనగర్, హిమ్మత్ నగర్ మీదుగా శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియం వరకు శోభాయాత్రగా ఊరేగింపు నిర్వహించ బడుతుందన్నారు. మధ్యాన్నం 1 గంటకు అయ్యప్ప స్వాములకు, భక్తులకు భిక్షా (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా స్థాయిలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా మండల పడి పూజా



కార్యక్రమానికి మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి, ఆసిఫాబాద్, రామక్రిష్ణాపూర్, చెన్నూర్, జైపూర్, లక్షెట్టిపేట, జన్నారం, దండెపల్లి, సీసీసీ, కరీంనగర్ జిల్లా మంథిని, పెద్దపల్లి, జమ్మికుంట, రామగుండం, గోదావరిఖని, మహారాష్ట్ర సిరివంచ నుండి అయ్యప్ప స్వాములు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి భాస్కరి రాజేశం, ఉపాధ్యక్షులు మెడవేణ చందర్, వంగ శివకుమార్, కార్యదర్శి ముల్కల్ల రవికృష్ణ, సురేందర్, ఐలయ్య, హరీష్, శ్రావణ్, బన్నీ, పుట్ట రవి, ప్రసాద్, బొద్దున రమేశ్, చారి, రామలింగం, కుమారస్వామి, ఆర్ మధు, సిద్దార్థ, దాసరి నవీణ్, సీహెచ్ సదానందం, వేణు, రాజు, రమేశ్, కొండాల్రెడ్డి, అశోక్, రంజిత్, శ్రీకాంత్, ఐలయ్య, వంగ శ్రీనివాస్, రాజ్కుమార్, సత్తయ్య, క్రాంతి, కిషన్ పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

## -రామకృష్ణాపూర్ ఎ ఎస్ఐ శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్ స్థానిక రాజీవ్ చౌక్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో యువత మాదక ద్రవ్యాలు, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా తయారవుతున్నారు, ముఖ్యంగా తల్లిదండ్రులు యువత నడవడిక మీద కొంత దృష్టి సాధించాలి, అంతేకాకుండా వారి చుట్టుపక్కల ఎవరైనా మాదకద్రోయాలు సేవిస్తున్నట్టుగా అనిపిస్తే పోలీస్ వారికి తెలియపరచినట్లయితే వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మంచి మార్గంలోకి తీసుకొచ్చే అవకాశం ఉందని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంకుస్, సంపత్, గిరి, సునీల్, సతీష్ హెూంగార్డు సునీల్ పాల్గొన్నారు.

# కాషాయ జెండా కు పెరిగిన ఆదరణ

## -బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్

**మందమర్రి టౌన్,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్:**

అంచనాలకు మించి కాషాయ జెండాకు ఓటు బ్యాంక్ పెరిగిన నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న రోజుల్లో కమలం వికసించే విధంగా కృషి చేస్తామని చెన్నూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దుర్గం అశోక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చెన్నూర్ నియోజక వర్గంలో గణనీయంగా ఓటు బ్యాంక్ పెరిగి బిజెపి పార్టీ ఉనికిని బలంగా చాటుకుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా అన్ని వర్గాల వారిని సమయాభావం తక్కువగా ఉండటం వలన ఎవరిని కలవలేక పోయానని అన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి నుండి బరిలో నిలిచిన నా గెలుపు కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు, మాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల వెంట ఉంటూ వారి సమస్యలపై పోరాటాలు చేస్తానని పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గం నుండి గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకట స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జక్కం రమేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరుముళ్ల పోశం, సీనియర్ నాయకులు మేకల రమేష్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు మోర్తం కుమార్, సీనియర్ నాయకులు మల్యాల రాయమల్లు, తిరుపతి, రాజేందర్, రామ్ టెంకి దుర్గరాజ్, వినోద్, సతీష్, దుర్గం వెంకటేష్, మాసం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఆశిస్తున్నాం

## -తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్



**మంచిర్యాల,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్:**

గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ మంచిర్యాల నందు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మెడికల్ వింగ్ కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది.మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పెద్దయెత్తున పాల్గొన్నారు. ఈ కార్యవర్గ సమావేశంలో ముందుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఎఫ్ఏ యాకూబ్ పాష పర్యవేక్షణలో అడక్ బాడీని రద్దు చేస్తూ,నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా టి.నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎం.పద్మ, కోశాధికారి జి. మహేష్, వైస్ ప్రెసిడెంట్‌లు నియాజుద్దిన్, కే. అనిల్, ప్రతిభ జ్ఞానాలత,రాజ్యలక్ష్మి, జాయింట్ సెక్రటరీలుగా శంకర్, సోఫియా,సరస్వతి,వలిబాబా, గణపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్, కల్చరరి సెక్రెటరీ నాగరాణి, ఇసి మెంబెర్స్‌గా ప్రేమ్ సాగర్, రవీందర్, లక్ష్మి,శాంతయ్య, నరేష్, ప్రవీణ్ ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా నూతన ఆధ్యక్షులు అయినా టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క ఉద్యోగికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తను సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దోహద పడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఎఫ్ఏ యాకూబ్ పాషా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుట స్వాగతించారు. నూతనంగా ఏర్పడే ప్రభుత్వం ఉద్యోగులకి అన్ని విధాలా సహకరిస్తుందని ఆశిస్తున్నాం అని అన్నారు, గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల నిరంకుశత్వంగా వ్యవహరించి పలు ఇబ్బందులకు గురి చేసింది అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ డిపార్టుమెంట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# విదేశాలలో పని చేయుటకు అవకాశం

## -ముఖ్య కార్యనిర్వహణ అధికారి

**మంచిర్యాల,డిసెంబర్05,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టి.ఓ.ఎం.సి.ఓ.ఎం.), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా జపాన్లో నిర్దిష్ట నైపుణ్యం కలిగిన కార్మికుల (ఎస్.ఎస్.డబ్ల్యు) క్రింద పని చేయుటకు అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బందికి శిక్షణ, నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టి.ఓ.ఎం.సి.ఓ.ఎం. ముఖ్య కార్యనిర్వహణ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జపాన్లోని ప్రసిద్ధ ఆసుపత్రులలో 32 మంది నర్సులను విజయవంతంగా ఉంచిందని, తదుపని బ్యాచ్ల అభ్యర్థుల ఎంపిక కోసం ఈ నెల 7వ తేదీన హైదరాబాద్లోని విద్యానగర్-శివం రోడ్లో గల నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్ (ఎన్.ఎస్.టి.ఐ.)లో స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, 22-30 సం?ల వయస్సు కలిగి, నమోదిత కళాశాలల నుండి తాజా బి.ఎస్.సి. నర్సింగ్ గ్రాడ్యుయేట్లు / జి.ఎన్.ఎమ్. డిప్లొమా కలిగిన వారు ఈ కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకోవ్చని, ముందస్తు పని అనుభవం అవసరం లేదని తెలిపారు. జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలు ఎంపికైన అభ్యర్థులకు అందించడం జరుగుతుందని, విజయవంతంగా నియమించబడిన అభ్యర్థులు నెలకు 1 లక్షా 50 వేల రూపాయల నుండి 1 లక్షా 80 వేల రూపాయల వరకు సంపాదించవచ్చని తెలిపారు. వివరాలకు www.tomcom.telangana.gov.in 355, 8919047600, 6302292450, 9573945684 సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.